టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : మంజాల దాసు
తెలంగాణ శనివారం, 12 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 349 పేజీలు 08 వెల : 6/-

# భారత్-అమెరికా బంధం దృఢమైనది

- యూఎస్ రాయబార అధికారి జోర్గన్ అండ్రూస్ వెల్లడి
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల శక్తిగా తెలంగాణ: రేవంత్
- హైదరాబాద్‌లో అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం
- అమెరికా సహకరిస్తే 3 ట్రిలియన్ డాలర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజాస్వామ్యానికి మార్గదర్శిగా, నిరంతరం ఆవిష్కరణలను అందించడమనే రెండు అం శాల్లో అమెరికా ప్రపంచ దృక్కోణాన్ని మార్చిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాత్రి హైదరాబాద్ తాజ్ కృష్ణలో జరిగిన హైదరాబాద్ కాన్సుల్ జనరల్ -అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ప్రపంచం పూర్తిగా మారిపోయిందని, ప్రపంచం ముందు అనేక సానుకూల అంశాలను ఆవిష్కరించిందన్నారు.ఓటమిని ఎప్పుడూ అంగీకరించని స్ఫూర్తి అమెరికాది అని, ఎల్లప్పుడూ బలమైన దేశంగా, అనే క అంశాల్లో ఒక సానుకూల మార్గంలో పరిష్కారాలను చూపగలిగిందని పేర్కొన్నారు. తెలంగాణ స్ఫూర్తి కూడా అమెరికా స్ఫూర్తికి ఎంతో సారూప్యత ఉందని, స్నేహాన్ని కోరుకోవడం, బంధాన్ని మరింత పటిష్టపరుచుకోవడం తెలంగాణ ప్రత్యేకత అన్నారు. 2008 లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి నేతృత్వంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో యూఎస్ కాన్సులేట్ జనరల్ కార్యాలయం ఏర్పాటైందని,



భారతదేశంతో దౌత్యపరమైన సంబంధాలను మెరుగుపరుచుకోవడంలో అమెరికా ఎంతో నిబద్ధతను ప్రదర్శించిందని చెప్పారు. అమెరికాతో తెలుగు ప్రజలకు ఉన్న స్నేహ పూర్వకమైన బంధం ఎంతో బలమైందని, అమెరికాలో తెలుగు భాష వేగంగా అభివృద్ధి చెందుతోందని, హైదరాబాద్ కాన్సూల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ రెండు సంస్కృతుల మధ్య, ప్రజల మధ్య వాణిజ్యపరమైన సంబంధాలను పటిష్టపరచడంలో, ఇరు దేశాల మధ్య బలమైన వారధిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. ఐటీ, ఫార్మా, డిఫెన్స్, మాన్యుఫాక్చరింగ్, ఏరోస్పేస్ వంటి రంగాలకు చెందిన దాదాపు 200 అమెరికా కంపెనీలు హైదరాబాద్ కేంద్రంగా ప్రస్తుతం పనిచేస్తున్నాయని, ఎంతో మంది విద్యార్థులు తమ కలలను నెరవేర్చుకోవడానికి ఇక్కడి నుంచి అమెరికా వెళుతున్నారని చెప్పారు. అమెరికా - తెలంగాణల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపరచడానికి తాము ప్రయత్నిస్తున్నామని, తెలంగాణను 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడానికి తెలంగాణ రైజింగ్ దార్శనికతకు కట్టుబడి తమ ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇందుకు అమెరికన్ల మద్దతు కావాలని, జాతీయ స్థాయిలో పరస్పర విశ్వాసం, విలువల ఆధారంగా అమెరికా - భారత్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం కొనసాగుతోందన్నారు. వ్యాపార, వాణిజ్య రంగాలు, పెట్టుబడులు, ప్రజాస్వామ్యాన్ని విస్తృతం చేయడం, ప్రపంచ శాంతిని నెలకొల్పడం వంటి లక్ష్యాలతో స్నేహపూర్వక బలమైన సంబంధాలు కలిగి ఉండాలని ఇరు దేశాలు కోరుకుంటున్నాయని, ముఖ్యంగా సైనిక విన్యాసాలు, అంతరిక్ష పరిశోధనలో సహకారం, సాంకేతిక రంగంలో పెట్టుబడులకు సంబంధించిన వాణిజ్యంలో ఇరు దేశాలు రికార్డు నెలకొల్పాయని చెప్పారు. హైదరాబాద్‌లో మరింత పురోభివృద్ధి సాధించాలని, అమెరికాలోని అత్యుత్తమైన వాటిని తెలంగాణకు తీసుకువస్తారని తాను ఆశిస్తున్నానని, ఈ వేడుకలకు థీమ్‌గా నిర్ధేశించినట్టుగా చెప్పాలంటే ఒక్కటిగా ఉంటే..మరింత పటిష్టంగా..ఎదగగలమని తాను విశ్వసిస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## 14 నుంచి కొత్త రేషన్ కార్డులు

### తుంగతుర్తిలో లాంఛనంగా ప్రారంభించనున్న సీఎం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్ర వ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల జారీకి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 14న తుంగతుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను ఇవ్వనున్నారు. వీటితో అదనంగా 11.30 లక్షల మంది నిరుపేదలకు ప్రయోజనం చేకూరనుంది. గడిచిన ఆరు నెలల కాలంలో రాష్ట్రంలో 41 లక్షల మందికి ప్రభుత్వం కొత్తగా రేషన్ పంపిణీ చేసింది. కొత్తగా జారీ చేసిన రేషన్‌కార్డులతో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422 కు చేరను ంది. మొత్తంగా 3.14 కోట్ల మందికి లబ్ది చేకూరనుంది. ప్రస్తుతం రేషన్ కార్డుల్లో ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని అందిస్తున్నది. అర్హులైన వారి నుంచి స్వీకరించిన దరఖాస్తుల పరిశీలనను ఈ నెల 13 వరకు పూర్తి చేయాలని పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యే నాటికి తెల్ల రేషన్ కార్డుల సంఖ్య 89.73 లక్షలుంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక వీటికి అదనంగా 49 వేల తెల్ల రేషన్ కార్డులను జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో 2.81 కోట్ల మందికి దొడ్డు బియ్యం సరఫరా చేసేందుకు రూ.10 వేల కోట్లు ఖర్చు చేసేది. అయితే కార్డుల సంఖ్య పెంచడంతో పాటు తెల్ల రేషన్ కార్డులకు సన్న బియ్యం సరఫరా చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఖర్చు రూ.13 వేల కోట్ల వరకు పెరుగుతుందని ప్రభుత్వం అంచనా వేసింది.

## మహిళలకు వడ్డీలేని రుణాలు

## రూ.344కోట్లు విడుదల

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



మహిళా స్వయం సహాయక సంఘాలకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ శుభవార్త చెప్పింది. ప్రభుత్వం చె ప్పిన మేరకు మహిళా స్వయం సహాయక సం ఘాలకు రూ.344 కోట్ల వడ్డీ లేని రుణాలను వి డుదల చేసింది. ఈ మేరకు సెర్ప్‌కు ఆర్థిక శాఖ శుక్రవారం నిధులు విడుదల చేసింది. దీనిలో రూ.300 కోట్లు గ్రామీణ మహిళ సంఘాలకు, రూ.44 కోట్లు పట్టణ మహిళా సంఘాలకు కేటాయించింది. రేపటి నుంచి ఈ నెల 18 వరకు మ హిళా సంఘాల ఖాతాల్లో వడ్డీ జమ అవుతుందని తెలిపారు. ఇందుకుసంబంధించి అన్ని నియోజకవర్గాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు చెక్కులు పంపిణీ చేస్తారని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాద బీమా, లోన్ బీమా చెక్కులు సైతం ప్రజాప్రతినిధులు పంపిణీ చేస్తారని వివరించారు. బిఆర్ఎస్ హయంలో వడ్డీలేని రుణాలు నిలిచిపోయాయని తెలిపారు. రూ.3000 కోట్లకు పైగా బిఆర్ఎస్ సర్కార్ బకాయిలు పెట్టిందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే సకాలంలో వడ్డీలేని రుణాల చెల్లింపు జరుగుతోందని తెలిపారు. దీంతో మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాల్లో అనూహ్య వృద్ధి జరుగుతుందని మంత్రి సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

## త్వరలో రోహిత్ వేముల చట్టం

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

న్యూఢిల్లీ : దళిత బిడ్డ వేముల రోహిత్ ఆత్మహత్య వంటి ఘటనలు పునరావృతం కాకుండా త్వరలో తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురానున్నట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. తద్వారా దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు సమాన హక్కులు ఉండాలని కోరుకునే వారికి రక్షణ కల్పిస్తామని చెప్పారు. రోహిత్ వేముల కేసును తాము పునర్విచారణ చేసేందుకు కోర్టును ఆశ్రయించినట్టు తెలిపారు. రోహిత్ మృతికి కారకులైన వారినెవరినీ వదిలేది లేదని హెచ్చరించారు. అయితే%ొ% ఆయన ఆత్మహత్యకు ప్రేరేపించిన వారికి బీజేపీ పెద్ద పీటవేసి, ఉన్నత పదవులను కట్టబెట్టిందని ఆయన ఆరోపించారు. శుక్రవారం నాడిక్కడ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ విభాగం చైర్మన్ రాజేంద్ర పాల్ గౌతమ్‌తో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. "హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో అడ్మిషన్లు తీసుకునే దళిత విద్యార్థులందరికీ అడ్మిషన్‌తో పాటు ఇంత విషం, ఒక తాడును కూడా ఇస్తే వారు ఉరి వేసుకోవడానికి పనికొస్తుందని రోహిత్ వేముల వీసీకి రాసిన సూసైడ్ నోట్‌లో ఉంది. అప్పట్లో ఇది దేశ ప్రజల మనసులను కలచివేసింది" అని డిప్యూటీ సీఎం వివరించారు. హెచ్‌సీయూలో ఆత్మగౌరవంతో బతకడానికి కావలసిన హక్కులు కల్పించండి అంటూ వర్సిటీ వీసీకి అంబేద్కర్ స్టూడెంట్స్ అసోసియేషన్ వినతిపత్రాన్ని అందజేసిందని తెలిపారు. ఈ పరిణామాన్ని జీర్ణించుకోలేని హెచ్‌సీయూ ఏబీవీపీ యూనిట్ అధ్యక్షుడు సుశీల్ కుమార్.. రోహిత్ వేములతో పాటు అసోసియేషన్‌లోని మరో నలుగురు సభ్యులను దేశద్రోహులుగా చిత్రీకరిస్తూ వీసీకి ఫిర్యాదు చేశారన్నారు. ఆ నలుగురిపై పోలీసు కేసులు పెట్టి చర్యలు తీసుకోవాలని వీసీపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నుంచి కూడా వీసీపై ఒత్తిడి తెచ్చారని చెప్పారు. అదే సమయంలో ఎమ్మెల్సీ రామచంద్రరావు పోలీసులపై ఒత్తిడి తీసుకురావడంతో యూనియన్ సభ్యులపై పోలీసు కేసులు నమోదు చేశారన్నారు.

## కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం..

### కమిషన్‌ను సర్కారు తప్పుదోవ పట్టిస్తున్నది : హరీశ్‌రావు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




కాళేశ్వరం మీద ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. శుక్రవారం ఆ కమిషన్‌కు ఆయన అదనపు సమాచారం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కమిషన్ గురువారం సమయమిచ్చిందనీ, కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాలేకపోతున్నట్టు కమిషన్‌ను అనుమతి కోరగా అంగీకరించిందని చెప్పారు. వారిచ్చిన సమయం ప్రకారం, శుక్రవారం కమిషన్‌ను కలిసి మా వద్ద ఉన్న అదనపు సమాచారాన్ని అందించామన్నారు. మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను దష్టిలో పెట్టుకొని మా వద్ద ఉన్నంత మేరకు కమిషన్‌కు స్పష్టమైన సమాచారం ఇచ్చామని తెలిపారు. " మేం ఇప్పుడు ప్రభుత్వంలో లేము. డాక్యుమెంట్స్ అన్ని ప్రభుత్వం వద్ద ఉంటాయి. సమాచారం కోసం చీఫ్ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ, ఇరిగేషన్ సెక్రెట్రరీకి లేఖ రాశా. ఆ రోజుల్లో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలు, క్యాబినెట్ నోట్ వంటి సమాచారం కావాలని లేఖల రూపంలో అడిగా. కాని వారి నుంచి స్పందన రావడం లేదు. మా వద్ద అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి నివేదిక రూపంలో ఇచ్చాం. మా సమాచారం ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి ఆరు సార్లు క్యాబినెట్ నిర్ణయాలు జరిగాయి. ఆ ఆరుసార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమిషన్‌కు అందించాం. మూడు సార్లు శాసనసభ ఆమోదం కూడా పొందింది. ఎప్పుడెప్పుడు జరిగాయి, జరిగిన చర్చ, ఇతర అంశాలనూ కమిషన్‌కు అందించాం. లెజిస్టేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమమైనటు వంటిది" అని హరీశ్‌రావు వివరించారు.

## ఇంటికి 40 మెట్రిక్ టన్నుల ఇసుక ఉచితం

### లక్షకుపైగా ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

### గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియ శరవేగంగా సాగుతోందని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రభుత్వం ఒక ఇంటి కోసం 40 మెట్రిక్ టన్నుల ఇసుకను ఉచితంగా అందిస్తోందనీ,ఈ ప్రయోజనాన్ని పూర్తిస్థాయిలో లబ్దిదారులు పొందే విధంగా క్షేత్ర స్థాయిలో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు దాదాపు మూడు లక్షల ఇండ్లు మంజూరు చేయగా, ఇందులో 2.37 లక్షల లబ్దిదారులకు మంజూరు పత్రాలను కూడా అందజేశామని తెలిపారు. 1.03 లక్షల ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయనీ, వివిధ దశల్లో నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 22,500 కోట్ల రూపాయలతో నియోజకవర్గానికి 3,500 చొప్పున 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించాలని ప్రభుత్వం లక్ష్యంగా ఉందన్నారు. ఈ నెల 23 వరకు గ్రేటర్ హైదరాబాద్ మినహా రాష్ట్రంలో 88 నియోజకవర్గాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తయిందని చెప్పారు. ఇండ్లను మంజూరు చేయడం, గ్రౌండింగ్ చేయడంలో సూర్యాపేట, పెద్దపల్లి, భూపాలపల్లి, హన్మకొండ, వికారాబాద్, సిద్దిపేట, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల పనితీరు మరింత మెరుగుపడాలని సూచించారు. తక్షణమే ఆయా జిల్లాలపై ప్రధానంగా దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, వరంగల్ జిల్లాల్లో అసంపూర్తిగా ఉన్న పనులపై అధికారులు దృష్టి సారించాలని కోరారు.

TIMES OF VARTHA (12-07-2025)_times of varha main (13-2).qxd 7/12/2025 7:20 AM Page 2



## హెచ్పి పెట్రోల్ వినియోగదారులకు సిల్వర్ కాయిన్ లు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




పట్టణంలోని హెచ్పి పెట్రోల్ వినియోగదారులకు లక్కీ డ్రా తో సిల్వర్ కాయిన్ లు అందజేయడం జరుగుతుందని పట్టణ హెచ్పి పెట్రోల్ బంక్ యజమాని కొంపల్లి రమేష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పెట్రోల్ బంక్ ఆవరణంలో గత నెల వినియోగదారులకు లక్కీ డ్రా తీసి, విజేతలు ప్రకటించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, హెచ్పి పెట్రోల్ బంక్ లో పెట్రోల్, డీజిల్ వినియోగం పెరగాలని, కస్టమర్లకు ప్రతినెలా లక్కీ డ్రాప్ తో మూడు సిల్వర్ కాయిన్లు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ లక్కీ డ్రా 3 నెలలపాటు ప్రతినెల నిర్వహించబడుతుందన్నారు. ద్విచక్ర వాహనాల యజమానులు 500 రూపాయలు, పెట్రోల్ కారు యజమానులు 2వేల రూపాయలు పెట్రోల్ పోయించుకున్నట్లయితే వారికి కూపన్ ఇవ్వడం జరుగుతుందని, నెల పూర్తయిన తర్వాత లక్కీ డ్రా తో విజేతలను ఎంపిక చేసి, వారికి సిల్వర్ కాయిన్ అందజేయడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు మరో రెండు నెలలపాటు వినియోగించుకోవాలని కోరారు.

## మాజీ మంత్రి దామోదర్ రెడ్డిని కలిసిన ఉత్తమ కుమార్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీమాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి గారి నివాసములో మర్యాదపూర్వకంగా కలిసి తన ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్న సివిల్ సప్లై మరియు భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నలమాద ఉత్తంకుమార్ రెడ్డి, నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వీరితోపాటు ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ కిషన్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,గుడిపాటి నరసయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కటకం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన కటకం శ్రీనివాస్ గత నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, పట్టణానికి చెందిన బిజెపి నేతలు శుక్రవారం ఆయన నివాసంలో కటకం శ్రీనివాస్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బిజెపి చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం అశోక్ మాతృమూర్తి దుర్గం మంజుల జ్ఞాపకార్థం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు దుర్గం అశోక్ 25 కిలోల బియ్యాన్ని అందజేసి, శ్రీనివాస్ కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్, సీనియర్ నాయకుడు డివి దీక్షితులు, పట్టణ ఉపాధ్యక్షుడు పోతునూరి రాజేందర్, నాయకులు దుర్గం సత్యంబాబు, ఎర్రోజుల శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ఎస్.ఐ ఆంజనేయులు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



కరీంనగర్లో జరిగిన రెండవ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ లో గాంధారి ఎస్సై ఆంజనేయులు సంచలన ప్రదర్శనతో అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ పోటీల్లో ఆయన ఏకంగా 5 పతకాలు సాధించారు. వీటిలో 3 స్వర్ణాలు, 2 రజతాలు ఉన్నాయి. ఈ విజయం ద్వారా ఆయన కామారెడ్డి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఆంజనేయులు సాధించిన ఈ అద్భుత విజయాన్ని పురస్కరించుకుని, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆయనను ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానం చేశారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో కూడా ఇదే స్ఫూర్తితో రాణించి, జిల్లాకు మరిన్ని పతకాలను తీసుకురావాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఆంజనేయులు ప్రదర్శన ఇతర పోలీస్ సిబ్బందికి ఆదర్శప్రాయంగా నిలిచిందని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయిధ దళా ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, నవీన్ కుమార్ పథకాలు సాధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నాకు జన్మనిచ్చిన తుంగతుర్తి ప్రజల రుణం తీర్చుకుంటా..

- రాష్ట్రంలో 95 లక్షల రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం
- రేషన్ కార్డుల ప్రక్రియ సభ నా ప్రాంతం లోనే జరగడం గర్వ కారణం
- 42% బీసీ రిజర్వేషన్ తోనే గ్రామపంచాయతీ ఎన్నికలకు వెళ్తాం
- రాష్ట్ర సివిల్ సప్లై, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పాతుపడుతుందని, టిఆర్ఎస్ పార్టీ ఉన్న పదేండ్లలో జరగలేదు, ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో కూడా జరగలేదు అని,కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు లోకల్ బాడీ ఎలక్షన్స్ లో 42% రిజర్వేషన్ చట్టం చేయాలని ఆ విధంగానే లోకల్ బాడీ ఎన్నికలకి పోవాలని ఇచ్చిన మాట నిలబెట్టుకొని క్యాబినెట్లో తీర్మానం చేశామని రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తురుమలగిరి లో ఈ నెల 14 వ తారీఖున మధ్యాహ్నం మూడు గంటలకి జరిగే బహిరంగ సభలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డ్ లాంచ్ చేసే కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి సభా ప్రాంగణాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ లోకల్ బాడీ ఎలక్షన్స్ లో బీసీలకు 42% రిజర్వేషన్, రాష్ట్రవ్యాప్తంగా బీసీల కులగణన, స్వాతంత్ర్యం ముందుగాని, స్వాతంత్ర్యం తరువాత గాని జరగలేదన్నారు. అద్భుతంగా కొనసాగిన బీసీ కులగణనకి తాను క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్ గా వ్యవహరించడం గర్వకారణంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మందిని పెట్టి ఇంటింటికి తిరిగి చాలా సిన్సియర్గా కమిట్మెంట్ తో భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా బీసీ కులగణను చేయడమే కాదు బీసీలకి వెనుకబడ్డ తరగతులకు 42% రిజర్వేషన్ ఏర్పాటు చేసే చట్టం తీసుకొచ్చి మేము నిన్న క్యాబినెట్లో తీర్మానం చేసి ఆర్డినెన్స్ పాస్ చేసి స్థానిక సంస్థ ఎన్నికలకు 42% రిజర్వేషన్స్ తోనే వెళ్తామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ ఈ గ్రౌండ్ నుంచి మందుల సామెల్ ఆధ్వర్యంలో 14 వ తారీఖున మూడు గంటలకు మొదలవుతది అన్నారు. సన్న బియ్యం కార్యక్రమం హుజూర్ నగర్ నుంచి మొదలుపెట్టిన, రేషన్ కార్డులు ఇచ్చే కార్యక్రమం తుంగతుర్తి నుండి ప్రారంభిస్తున్నామని,దీనికి చాలా ప్రత్యేకత ఉంది అని, ఇది చరిత్రలో నిలబడి పోయే కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాల అధ్యక్షులు, అధ్యక్షురాలు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు వైస్ చైర్మన్లు, మున్సిపాలిటీ చైర్మన్లు వైస్ చైర్మన్లు, అన్ని మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, సూర్యాపేట జిల్లా కలెక్టర్, ఆర్డిఓ సిబ్బంది, సూర్యాపేట జిల్లా ఎస్పీ, అన్ని మండలాల ఎస్సైలు, రెవెన్యూ అధికారులు, జిల్లా వైద్య అధికారులు, అన్ని గవర్నమెంట్ ల సంబంధించిన ఆఫీసర్స్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజా రక్షణకు ముందస్తు చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ప్రకృతి వైపరీత్యాల నుండి ప్రజల రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున ప్రజల సౌకర్యార్థం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భారీ వర్షాలు సంభవించినప్పుడు ఏర్పడే వరదలు, విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేందుకు, ఆస్తులు నష్టపోకుండా సత్వరమే సేవలు అందించేందుకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామన్నారు. వరదలు, విపత్తులు సంభవించినప్పుడు సహాయం కోసం ప్రజలు కంట్రోల్ రూమ్ నెంబర్ 08736- 250501 లో సంప్రదించవచ్చునని, విద్యుత్ బిల్లులకు సంబంధించిన సమస్యలు సైతం వినియోగదారులు ఈ నెంబర్ లో సంప్రదించవచ్చునని తెలిపారు. విద్యుత్ బిల్లుకు సంబంధించిన డాక్యుమెంట్లను వాట్సాప్ నెంబర్ 9492120078 కు పంపించాలని సూచించారు. జిల్లాలోని లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా అధికార యంత్రాంగం ఎల్లప్పుడు అందుబాటులో ఉండి అవసరమైన సేవలు అందిస్తుందని, ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.

# బిజెపి అడుగులకు మడుగులొత్తుతున్న కాంగ్రెస్

- కార్మికుల స్వేచ్ఛాను హరించేందుకే పని గంటల పెంపు
- పని గంటల పెంపు జిఓ నెంబర్ 282 ను వెంటనే రద్దు చేయాలి
- సిఐటియు ఆధ్వర్యంలో జిఓ పత్రాలు దగ్ధం


టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



కార్మికులను బానిసలుగా చేయడంలో బీజేపీ మోడీ ప్రభుత్వం వేస్తున్న అడుగులకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మడుగులొత్తుతుందని సిఐటియు రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు దూలం శ్రీనివాస్ ఆరోపించారు. పని గంటల పెంపు జిఓ నెంబర్ 282 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కార్మికులతో కలిసి సిఐటియు ఆధ్వర్యంలో జిఓ పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం 10 నుంచి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని విడుదల చేసిన జిఓ నెంబర్ 282న వెంటనే రద్దు చేయాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ సంకీర్ణ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ, కార్మిక వర్గానికి ఉన్న 49 చట్టాల్లో 29 చట్టాల రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ ల రూపంలో కార్మిక వర్గంపై దాడి చేస్తుంటే, రాష్ట్రంలోని కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిజెపి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతాం అంటూనే, బిజెపి ప్రభుత్వం కంటే ముందే ఒక అడుగు ముందుకు వేసి పది నుంచి 12 గంటలు పని విధానాన్ని అమలు చేయాలని జిఓ ను విడుదల చేయడమంటే బడా పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని బానిసలు చేయాలనే కుతూహలం బిజెపి కన్నా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎక్కువగా ఉందని విమర్శించారు. కార్మిక వర్గం వేతనాలు పెంచమని వేడుకుంటున్న పట్టించుకోకుండా పని గంటలు పెంచడం దుర్మార్గమన్నారు. పని గంటల పెంపుతో కార్మికుని వ్యక్తిగత స్వేచ్ఛ జీవితాన్ని హరించడం అవుతుందని తెలిపారు. వెంటనే ఆ జిఓ ను రద్దు చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం పోరాటానికి వెనకాడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ అధ్యక్షుడు జి ఐలయ్య, కార్యదర్శి ఎం నర్సయ్య, నాయకులు రాజశేఖర్, సంగి పోషం, దుర్గయ్య, లక్ష్మణ్, పోసు, శంకరమ్మ, మల్లమ్మ, రజిత, కళావతి, స్వప్న లు పాల్గొన్నారు.

# కోల్ ఇండియాలో బొగ్గు అధికారులకు స్మార్ట్‌ఫోన్‌లు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



COAL INDIA LIMITED

దినాంక: 11.07.2025

The Board of Directors, in its 472nd meeting held on 30.10.2024 (vide Item No. 472:4(A)), has approved the Scheme for Cost Reimbursement of Smartphones for Executives of Coal India Limited (CIL) and its Subsidiaries.

As per the approved scheme, reimbursement towards the procurement of smartphones (inclusive of all applicable taxes) shall be admissible as per the following grade-wise ceiling limits:

| Grade | Maximum Reimbursement Ceiling (INR) |
|---|---|
| E9 | ₹ 60,000 |
| E7-E8 | ₹ 50,000 |
| E4-E6 | ₹ 40,000 |
| Up to E3 | ₹ 30,000 |

A copy of the approved scheme is enclosed herewith for information and necessary implementation

This scheme shall come into effect from the date of issue of this Office Memorandum.

కోల్ ఇండియా యాజమాన్యం అక్కడి అధికారులకు మొబైల్ ఫోన్లు కొనుగోలు చేయడానికి 60 వేల వరకు నగదు ఇవ్వడానికి ఉత్తర్వులు జారీ చేసింది. స్మార్ట్‌ఫోన్ బహుమతిని ఫౌండేషన్ దినోత్సవం రోజున అంటే నవంబర్ 1, 2024న ఇవ్వాల్సి ఉండగా యూనియన్ వ్యతిరేకత కారణంగా వాయిదా పడింది. చివరగా స్మార్ట్‌ఫోన్ కొనుగోలు కోసం బొగ్గు అధికారులకు చెల్లింపు కోసం ఉత్తర్వులు జారీ చేశారు. అధికారులకు స్మార్ట్‌ఫోన్ కోసం 30 నుండి 60 వేల రూపాయల వరకు చెల్లిస్తారు. జూలై 11, 2025న జారీ చేయబడిన కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) కార్యాలయ మెమోరాండంలో, బోర్డు 472వ సమావేశం అక్టోబర్ 30, 2024న నిర్వహించగా, ఈ సమావేశంలో, స్మార్ట్‌ఫోన్లు కొనుగోలుకు చెల్లింపు చేయడానికి అధికారులు ఆమోదం పొందారు. స్మార్ట్‌ఫోన్ బహుమతిని ఫౌండేషన్ దినోత్సవం అనగా నవంబర్ 1, 2024న ఇవ్వాల్సి ఉంది, కానీ అనివార్య కారణాల వలన యూనియన్ల వ్యతిరేకత వలన వాయిదా పడగా, 8 నెలల తర్వాత ఆలస్యంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. కోల్ ఇండియా, తన అనుబంధ సంస్థలలో పనిచేస్తున్న 15 వేలకు పైగా అధికారులకు వారి గ్రేడ్ ల పరంగా ఈ ప్రయోజనాలు అందనున్నాయి. కోల్ ఇండియాలో ఇచ్చిన 120000 రూపాయల ల్యాప్ టాప్ లను సింగరేణిలో అమలు చేసిన యాజమాన్యం ఇప్పుడు అక్కడి అధికారులకు ఇస్తున్న కోలిండియా యాజమాన్యం ఇచ్చిన ఉత్తర్వుల ఆధారంగా సింగరేణిలోని అధికారులు సైతం అమలు చేయించుకుంటారో, లేదో ఇక్కడి అధికారుల అసోసియేషన్ ఏ విధంగా ముందడుగు వేస్తారో చూడాలి.




### స్మార్ట్‌ఫోన్‌కు గ్రేడ్ వారీగా చెల్లింపు

ఈ- 9 గ్రేడ్ :- రూ. 60,000
ఈ-7 ఈ- 8 గ్రేడ్ :- రూ. 50,000
ఈ- 4 గ్రేడ్ నుండి ఈ- 6 గ్రేడ్ వరకు :- రూ. 40,000
ఈ- 3 గ్రేడ్ వరకు :- రూ. 30,000

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం, 12-07-2025



# తెలంగాణ జాగృతి, కవిత పోరాట ఫలితమే బీసీ రిజర్వేషన్లు

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి రావు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్లను ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకరావడానికి తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల కవిత పోరాటమే అని తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు అవంతి రావు అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ బీసీలకు శాశ్వతంగా న్యాయం జరుగాలంటే ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందో దానిని వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని అవంతి రావు అన్నారు. 9వ షెడ్యూల్ చేర్చినపుడే విద్య, ఉద్యోగ, రాజాకీయలో రిజర్వేషన్లు న్యాయం జరుగుతుందన్నారు. యునైటెడ్ పూలే ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ కేంద్రం ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించేలా స్థానిక ఎంపీ అరవింద్ తో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ పోరాడాలని అన్నారు. 9వ షెడ్యూల్ చేర్చేవిధంగా కృషి చేయాలని అన్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కేవలం రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే కాకుండా విద్యా, ఉద్యోగాల్లో కూడ 42% రిజర్వేషన్లకై ఆర్డినెన్స్ తేవాలని అన్నారు. బీసీల అభ్యున్నతికై నిరంతరం పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా నాయకులు దర్శనం దేవేందర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు లక్ష్మీనారాయణ భరద్వాజ్, అఖిలభారత వంజర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, బీసీ యువజన సంఘం నాయకులు కొయ్యాడ శంకర్, బగ్గలి అజయ్, నాయకులు శంకర్, సాయి చరణ్, ఎండల ప్రసాద్, మీసాల శంకర్, సాయి కృష్ణ, పంచ రెడ్డి మురళి, వెల్మల్ సురేష్, రేఖ, శోభా, సరిత తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జగదంబా దేవి, సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండలం లోని వెంకటాపూర్ తాండ లో ఉన్న బంజారాల ఆరాధ్య దైవం అయిన జగదాంబ దేవి, సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణలకు రూ, 50 లక్షలు మంజూరు చేసినట్లు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు తెలిపారు. ఆలయ నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిన దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. బంజారాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

## ఎటువంటి గొడవలు జరగకుండా చూసుకోవాలి

### మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని బార్ అండ్ రెస్టారెంట్ యజమానులు ఎటువంటి గొడవలు జరగకుండా చూసుకోవాలని మంచిర్యాల ఏసిపి ఆర్ ప్రకాష్ సూచించారు. శుక్రవారం మంచిర్యాల లోని బార్ అండ్ రెస్టారెంట్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బార్ అండ్ రెస్టారెంట్ల ముందు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, వాహనాలను క్రమ పద్ధతిలో పెట్టించాలన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల టౌన్ సిఐ ఎస్ ప్రమోద్ రావు, ఎస్ఐ లు కిరణ్ కుమార్, తిరుపతి, బార్ అండ్ రెస్టారెంట్ల నిర్వాహకులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టానికి తూట్లు పొడుస్తున్న అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్




సామాన్యుడి చేతిలో ఆయుధం సమాచార హక్కు చట్టం అలాంటి సమాచార హక్కు చట్టానికి కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా క్రింది స్థాయి అధికారులు తూట్లు పొడుస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పలు మండలాలలో సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తులను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు ఒకవేళ పట్టించుకోవలసి వచ్చిన సరియైన సమాధానం ఇవ్వకుండా దాటవేస్తూ దరఖాస్తులుదారులను ముప్పు తిప్పలు పెడుతున్నారు. సామాన్య జనానికి సమాచార హక్కు చట్టం అనేది ఒక అస్త్రంగా ఉపయోగపడుతుంది కానీ జిల్లావ్యాప్తంగా పలు మండలాలలో ఈ చట్టానికి లోబడి చాలామంది అధికారులు సరిగా పనిచేయడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయి. ఇంకా లోతుగా పరిశీలించి చూస్తే అసలు సమాచార చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తులను క్రింది స్థాయి అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దరఖాస్తుదారులకు సరియైన సమాచారం అందించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి చాలా రోజుల తర్వాత సమాచార కమిషనర్ ను నియమించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో కూడా సమాచార హక్కు చట్టం ద్వారా వచ్చిన దరఖాస్తులు పేరుకుపోయి ఉన్నాయి. సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఇవ్వడం లేదని కొందరు దరఖాస్తుదారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లినా కూడా క్రింది స్థాయి ఉద్యోగులలో మార్పు రావడం లేదు. కొన్ని కార్యాలయాలలో మీరు అడిగిన సమాచారం అందించడానికి పెన్ డ్రైవ్ పంపించండి అని అధికారులు అడుగుతున్నారు వారు అడిగిన పెన్ డ్రైవ్ పంపించిన తర్వాత కూడా సమాచారం అందించకుండా ఆలస్యం చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉన్న ఒకే ఒక్క అవకాశం సమాచార హక్కు చట్టం అలాంటి సమాచార హక్కు చట్టాన్ని పక్కదారి పట్టకుండా సామాన్యులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆర్.టి.ఐ యాక్టివిస్టులు కోరుతున్నారు. ప్రజల కోసం తీసుకువచ్చిన చట్టాలను ప్రజలకు అందకుండా కొందరు అధికారులు పక్కదోవ పట్టించడ%శీ% సరియైన పద్ధతి కాదు అంటూ అలా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. జిల్లావ్యాప్తంగా సమాచార హక్కు చట్టాన్ని పక్కదారి పట్టకుండా అమలు పరచాలని ఉన్నతాధికారులను ఆర్టిఐ ఆక్టివిస్టులు కోరుతున్నారు.

కామారెడ్డికి చెందిన ఆర్టీఐ యాక్టివిస్ట్ పెద్ద కొడపగల్ మండలానికి చెందిన ఒక గ్రామ పంచాయతీ కి సమాచారం కోసం దరఖాస్తు చేసి దాదాపు 45 రోజులు కావస్తున్న అధికారులు అడిగినటువంటి పెన్ డ్రైవ్ అందించినా కానీ అతడికి సమాచారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాపోయాడు. ఇట్టి విషయంలో 2 సార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన క్రింది స్థాయి ఉద్యోగులు స్పందించక పోవడం గమనార్హం.

## సకాలంలో రక్తం అందజేత..

### రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న చిరంజీవి,శైలేష్..

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు..

టైమ్స్ ఆఫ్ వార్త-కామారెడ్డి/బిక్కనూర్



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన సరోజ(56) నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రవేట్ వైద్యశాలలో ఆపరేషన్ ఏ పాజిటివ్ రెండు యూనిట్ల రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సాయి కృష్ణ ను సంప్రదించడంతో సాయి వెంటనే స్పందించి తెలంగాణ యూనివర్సిటీలో విధులు నిర్వహిస్తున్న శైలేష్,చిరంజీవి వారి సహకారంతో రక్తాన్ని ఇండియన్ రెడ్డి క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ అందజేయడం జరిగిందని ఐవి ఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు వారికి కావలసిన రక్తాన్ని అందజేయడం కోసం ప్రయత్నం చేయడం జరుగుతుందని,కుటుంబ సభ్యులు కూడా రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు.రక్తదానానికి ముందుకు వచ్చిన రక్తదాతలు శైలేష్ చిరంజీవి లకు,సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు సాయి కృష్ణకు ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త, అభినందనలు తెలియజేయడం జరిగింది.

## ఫీజ్ రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్ బకాయిలను విడుదల చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు ఇప్పటికి విడుదల చేయకపోవడంతో రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వెంటనే బకాయిలను విడుదల చేయాలని విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షుడు బచ్చలి ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ మేరకు విజేఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం నస్పూర్ లోని జిల్లా పాలనాధికారి కార్యాలయంలో విజేఎస్ అడ్మినిస్ట్రేషన్ అధికారి రాజేశ్వర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కాకతీయ, పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో ఉన్న అనేక ప్రైవేట్ కళాశాలలు బకాయిలు విడుదల అయ్యేవరకు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించలేమని ఇప్పటికే ప్రకటించాయని, ఈ పరిణామాల కారణంగా పలు యూనివర్సిటీలలో పరీక్షలు వాయిదా పడుతున్న ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఆందోళనకరమని తెలిపారు. ముఖ్యంగా డిగ్రీ మూడో సంవత్సరంలో ఆరో సెమిస్టర్ పరీక్షలు రాయాల్సిన విద్యార్థులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ఈ పరీక్షలు సకాలంలో నిర్వహించబడకపోతే విద్యార్థులకు పీజీ సెట్, ఇతర పోటీ పరీక్షలు రాయలేని పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజు బకాయిలను ఒకేసారి సెటిల్మెంట్ రూపంలో విడుదల చేస్తామని లేదా నెలవారీగా కొంత మొత్తాన్ని విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు అమల్లోకి రాలేదన్నారు. విద్యా శాఖను స్వయంగా తన ఆధీనంలో ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే డిగ్రీ కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి, ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయడానికిచర్యలు తీసుకొని, పరీక్షలు సకాలంలో నిర్వహించబడేలా చూడాలని కోరారు.

## ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు

### మహిళ అధ్యక్షురాలు సేవ్

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



గాంధారి మండలములోని చేద్మల్ తాండ లో శుక్రవారం నాడు "ఇందిరా మహిళా శక్తి" సంబరాలు ఘనంగా నిర్వహించారని మహిళా అధ్యక్షురాలు సేవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,.. మహిళా సంఘాలు ప్రభుత్వం అందిస్తున్న వడ్డీ లేని రుణాలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ప్రతి మహిళ పాలుపంచుకుని, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన సూచించారు. గ్రామాల్లో ఇంకా మహిళా సంఘాలలో చేరని మహిళలను గుర్తించి, వారిని సంఘాలలో చేర్పించాలన్నారు. మహిళా సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మహిళల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. బ్యాంకు రుణాలు ఇప్పించి, వాటిని తిరిగి వసూలు చేయించాల్సిన బాధ్యతను కూడా ఆమె గుర్తుచేశారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ రాయితీని మంజూరు చేసిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు సుజాత, వివోలు శ్రావణి పద్మ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వపు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం హెచ్ డబ్ల్యూ పెద్ద మల్లారెడ్డి పాఠశాల ప్రాంగణంలో హర్షతి రేకాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీతపాల్గొన్నారు. వారు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. పిల్లలు మంచి చదువు చదవాలని, భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలనే సంకల్పంతో ప్రభుత్వం ఉచిత పుస్తకాల పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా లు పాల్గొని పిల్లలతో పిల్లలు ఈ పుస్తకాలను చదువుకోవాలని ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ వేడుకల్లో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం ఉచిత పాఠ్యపుస్తకాలు విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా విద్యను అందించినందుకు ముఖ్య సాధనమవుతాయని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల లో విద్యా ఉత్సహ0తో పరవశించంగా, పిల్లల ముఖాల్లో ఉత్సవం ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుప్రేమ్ గిరి, ఉపాధ్యాయులు గోపికృష్ణ, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, అటెండర్ రాజేందర్, వివి,కవిత విద్యార్థి విద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో సునీతను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ గ్రామ శాఖ



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూరు మండలంలోని రామేశ్వరపల్లి గ్రామ బిజెపి శాఖ ఆధ్వర్యంలో బిక్కనూరు ఎమ్మార్వో సునీతకుశాలువాతో సత్కరించారు .అనంతరంమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యల పరిష్కారానికై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డి, రమేష్ రెడ్డి, మండల అధ్యక్షులు నాగర్తి నరేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సింగిరెడ్డి విలాస్ రెడ్డి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు సందు గారి జైపాల్ రెడ్డి, మండల కార్యదర్శి బల్ల బాల్ లింగం, ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి కుడిక్యాల ఏకనాథ్, సొసైటీ డైరెక్టర్ తక్కలరాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆకు పచ్చని లక్ష్యంగానే చిల్లర్గిలో వన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



ఆకుపచ్చని తెలంగాణ లక్ష్యంగా,రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవ కార్యక్రమం చేపడుతుంది.ఈ ఏడాది మొత్తం 18.02కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం టార్గెట్ పెట్టుకుంది.ఈ కార్యక్రమంలో భాగంగా అటవీ,వ్యవసాయశాఖ కోటి మొక్కలు నాటాలని లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించింది.అందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని చిల్లర్గి గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు తయారు చేసిన విత్తన బంతులను అటవీలో విసరడం జరిగింది.అనంతరం మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మారెడ్డి కృష్ణారెడ్డి,మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ గౌడ్, అటవీ అధికారులు రవికుమార్, రఘు, అభిలాష్, సంతోష్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
12-07-2025
4

# వనరుల సద్వినియోగమే సమస్యలకు పరిష్కారం

**రొటేరియన్ సీనియర్ అడ్వకేట్ సి. హరిప్రసాద్**

**సారంగపూర్ జెడ్పిహెచ్ఎస్‌లో**

**ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



ప్రకృతి వనరులను సద్వినియోగం చేసుకోవడం, నైపుణ్యాన్ని పెంచుకోవడం అనే ఆలోచనలతో యువత నడిచినప్పుడు జనాభా వల్ల ఉత్పన్నమయ్యే ఏ సమస్యనైనా దీటుగా ఎదుర్కొనగలమని సీనియర్ అడ్వకేట్, రొటేరియన్ హరి ప్రసాద్ అన్నారు. సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నిర్వహి ంచిన ప్రపంచ జనాభా దినోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జనాభా పెరగవచ్చు కానీ ప్రకృతి వనరులు పెరగవని, పెంచుకునే నైపుణ్యాలే నిరు ద్యోగం మొదలైన అనేక సమస్యలకు పరిష్కారం చూపెడతా యని ఆయన సోదాహరణంగా వివరించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు శ్యామ్ సుందర్ అగర్వాల్‌హామాట్లాడుతూ సేవా కార్యక్రమా లలోనే కాకుండా అవగాహన చైతన్య కార్యక్రమాల నిర్వహణ లోని రోటరీ క్లబ్ ముందుంటుందని, విద్యార్థుల దశలోనే జనాభా వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై అవగాహన కల్పించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు రాధాకృష్ణ, రోటరీ క్లబ్ సెక్రటరీ గోవింద్ జాహ్వార్, ట్రెజరర్ జుగల్ జాజు, ప్రాజెక్ట్ చైర్మన్ డి. రమేష్ కుమార్, ఫాస్ట్ ప్రెసిడెంట్ బీరెల్లి విజయ రావు, సతీష్, నర్సింగరావు, డాక్టర్ అంకిత్‌హౌఅగర్వాల్‌హౌఉపాధ్యాయులు జావిద్, విద్యాసాగర్, ఘనపురం దేవేందర్, సుజాత, శ్రీలత, అనిత, స్వరూప, రాహుల్, ట్రైనీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన పోటీ విజేతలకు అతిథులు బహుమతులను అందజేశారు.

# ట్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం


టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్



మండలంలోని పద్మాజీవాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి ట్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులకు గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఆనంద్ మాట్లాడుతూ.. మా గ్రామ పాఠశాల నుండి త్రిబుల్ ఐటీకి ఎంపిక కావడం పాఠశాలకు, గ్రామానికి గర్వించదగ్గ విషయమని అన్నారు. విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందానికీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, విడిసి కార్యదర్శి ఎల్లగౌడ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మాస్టర్ ప్లాన్ రద్దుపై సీఎం, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ

టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్



మాస్టర్ ప్లాన్ లోని ఇండస్ట్రియల్ జోన్ ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మోసర్ల శ్రీకాంత్ రెడ్డి శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కి రిజిస్టర్ పోస్ట్ చేశారు. జీవో ఎంఎస్ నెంబర్ 199 ను తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ జీవోతో రైతులు ఇబ్బందులు పడుతుంటే ఎందుకు స్పందించడం లేదని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. రైతులు రోడ్డెక్కి ధర్నాలు రాస్తారోకోలు చేసిన, దీక్షలు చేసిన ప్రభుత్వం ఎందుకు స్పం దించడం లేదన్నారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన మాస్టర్ ప్లాన్ జీవోని రద్దు చేయా లన్నారు. జీవో రద్దు కాకుంటే భవిష్యత్తులో రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ జీవోపై స్పందిస్తుందో లేదో వేచి చూడాలి.

# ఉచిత కంటి వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండల కేంద్రంలో గల కమ్యూనిటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు కంటి వైద్యుడు హరికిషన్ తెలిపారు. ఈ శిబిరంలో మొత్తం 58మందిని పరీక్షించి, ఐఓఎల్ సర్జరీకి 9మందిని రిఫర్ చేసినట్లు తెలిపారు. 17మందికి కంటి అద్దాలు అందచేసినట్లు తెలిపారు. అనంతరం కంటి వైద్యుడు మాట్లాడుతూ కంటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న తమను సంప్రదించవచ్చు అని సూచించారు.

# మోర్తాడ్ జడ్పిహెచ్ఎస్‌కు 25 డ్యూయల్ డెస్క్‌ల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ / మోర్తాడ్

మోర్తాడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ఏనుగు దయానంద రెడ్డి సుమారు లక్ష ఇరవై వేల రూపాయల ఖరీదు గల 25 డ్యూయల్ డెస్క్ బెంచీలను అందజేసి దాతగా నిలిచారు. వీటిని బాల్కొండ జడ్.పి.హెచ్.ఎస ఫిజికల్ డైరెక్టర్ రాజ్ కుమార్, న్యావనంది గణేష్, ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్ ద్వారా పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఫిజికల్ డైరెక్టర్ శ్యామ్, ఉపాధ్యాయులు అశోక్, రవీందర్, దీపిక, శకుంతల, అనిత, ఇందిరా, భూలక్ష్మి పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సుభాష్ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నిధి ద్వారా 96 మందికి రూ.28,87,500ల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించడానికి, అత్యవసర ఆరోగ్య అవసరాలకు సీఎం సహాయ నిధి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా లభిస్తుందని అన్నారు. తన నియోజకవర్గంలో ఎవరైనా ఆర్థికంగా ఇబ్బంది పడుతూ వైద్యం పొందలేని పరిస్థితిలో ఉంటే వారికి ఈ పథకం ద్వారా ఆదుకోవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు అనేకమందికి సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించామని, అర్హులైన ప్రతిఒక్కరికీ సహాయం అందేలా ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తుల విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తులను సచివాలయానికి పంపించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందన్నారు. బాధితులు దరఖాస్తు చేసుకున్న మొత్తంలో 50% ప్రభుత్వం చెల్లించేల చర్యలు తీసుకోవలని డిమాండ్ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి మంగళం పాడిందన్నారు. మహిళకు 2500, తులం బంగారం, ఎలక్ట్రికల్ స్కూటీలు ఎక్కడ అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జనాభా నియంత్రణతోనే మెరుగైన భవిష్యత్తు సాధ్యం : డా. వెంకటేష్

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి




జనాభా నియంత్రణ ద్వారానే సంపూర్ణమైన, శుభప్రదమైన భవిష్యత్తును సాధించగలమని ఎడ పల్లి మండల ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ స్పష్టం చేశారు. ప్రపంచ జనాభా దినోత్స వం సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ... పెరుగుతున్న జనాభా వల్ల తలెత్తే పరిణామాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి జూలై 11ను ప్రపంచ జనాభా దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు అధిక జనాభాకు సంబంధించిన మానవ అభివృద్ధి విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం మన దేశంలో ప్రతి నిమిషానికి 51మంది శిశువులు జన్మిస్తున్నారని, ఈ విధంగా ప్రతి సంవత్సరం దేశ జనాభా అదుపు లేకుండా పెరుగుతోందని డాక్టర్ వెంకటేష్ వ్యక్తం చేశారు. దీనివల్ల వనరుల కొరతతో పాటు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని ఆయన అన్నారు. అధిక జనాభా వల్ల తలెత్తే సామాజిక, ఆర్థిక సమస్యల పట్ల ప్రజలకు అవగాహన ఉండాలని సూచించారు. వివాహ వయస్సు వచ్చే వరకు వేచి ఉండడం, ప్రతి ఒక్కరూ జనాభా స్థిరీకరణకు కృషి చేయడం ద్వారా మాత్రమే పెరుగుతున్న జనాభాను నియంత్రించవచ్చని ఆయన తెలిపారు. అలాగే, ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల వ్యాప్తిపై ప్రజలకు అవగాహన కల్పించా మన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సూపర్‌వైజర్లు దేవేందర్, రాజేశ్వర్, వైద్య సిబ్బంది మోహన్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలి

**ఫీజు బకాయిలు విడుదల పై మాట తప్పిన ప్రభుత్వం**

**ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రఘురాం**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న పేద, మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను సకాలంలో విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రఘురాం అన్నారు. ఈ సందర్భంగా పై సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ లోని ఏవో కు వినతిపత్రం అందజేశారు. అనంతరం రఘురాం మాట్లాడుతూ 2022 – 23, 2023 – 24, 2024–25 విద్యాసంవత్సరాలకు సంబంధించి మొత్తం 3 విద్యాసంవత్సరాల నిధులు మొత్తం పెండింగ్ లో ఉన్నాయని, దాదాపు 6వేల కోట్ల పై ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని, విద్యాసంవత్సరం పూర్తి అయ్యాక ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక పోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు నాన ఇబ్బందులు పడుతున్నారని అనేక కళాశాలల యాజమాన్యాలు ఫీజులు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని అనడంతో తల్లితండ్రులు అప్పులు చేసి మరీ ఫీజు కట్టాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తమ అధికారంలో రాగానే ఫీజు విడుదల చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అవుతున్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిల విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి కూడా మాట తప్పుతున్నారని, ఒకసారి సెటిల్మెంట్ రూపంలో ఫీజు బకాయిల విడుదల అని సెమిస్టర్ పరీక్షలు బహిష్కరిస్తే పరీక్షలు నిర్వహిస్తేనే విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని, కనీసం ఫైనాన్స్ డిపార్ట్మెంట్లో పెండింగ్లో ఉన్న చలన్ల నిధులు అయిన విడుదల చేస్తే కొద్ది ఉపశమనం కలుగుతుందని, బడ్జెట్ కళాశాలలు సైతం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో తీవ్ర కష్టాలు ఎదుర్కొంటూ కిరాయిలు కట్టలేక, బోధన బోధనేతర సిబ్బందికి సకాలంలో జీతాలు ఇవ్వలేనీ పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం ఓట్ల కోరకు రైతులకు రైతు భరోసా పైసలు ఇచ్చి విద్యార్థుల ఫేస్బుక్ విడుదల చేయకపోతే విద్యార్థులు తల్లిదండ్రుల ఓట్లు ఎలా పడతాయని, ప్రజాప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం అయిందని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను కాంగ్రెస్ ప్రభుత్వం సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పది రోజుల్లో ప్రభుత్వం ఫీజు బకాయిలను విడుదల చేయ కపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నవీన్ కృష్ణ, సంతోష్, టోకు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్‌తో రెడ్ క్రాస్ ప్రతినిధుల సమావేశం

**పాల్గొన్న జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి తోట రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షుడు విష్ణుదేవ్ వర్మను రాష్ట్రంలోని రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్లు, రాష్ట్ర పాలకమండలి సభ్యులు శుక్రవారం హైదరాబాద్ లోని రాజభవన్‌లో మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా గవర్నర్ గారు మాట్లాడుతూ.. టిబి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా తెలంగాణ టిబి రహిత రాష్ట్రంగా మారేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి జిల్లాలో రక్తనిధి కేంద్రాలు, రక్తం నిల్వ కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైనప్పుడు రక్తం అందు బాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులు యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ లో సభ్యత్వం పొందేలా ప్రోత్సహించి, సీపీఆర్ వంటి అత్యవసర శిక్షణలు అందించాలని సూచించారు. రెడ్ క్రాస్ మెంబర్‌షిప్ డ్రైవ్ నిర్వహించి జీవితకాల సభ్యులను చేర్చుకుని, పక్క రాష్ట్రాలతో పోటీ పడే స్థాయికి తీసుకెళ్లాలని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తులు సంభవించినప్పుడు డిజాస్టర్ సెల్ ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా సహాయ కార్యకలాపాలు నిర్వర్తించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సమాజానికి విశేష సేవలు అందించిందని, ఇకముందు కూడా ఇదే పద్ధతిలో మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచేలా తన వంతుగా అన్ని విధాలుగా సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సమావేశం ముగింపులో గవర్నర్ ను రెడ్ క్రాస్ ప్రతినిధులు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, మేడ్చల్ మల్కాజిగిరి చైర్మన్ రాజేశ్వరరావు, రంగారెడ్డి చైర్మన్ నరసింహ రెడ్డి, సంగారెడ్డి చైర్మన్ వనజ రెడ్డి, నిజామాబాద్ రాష్ట్ర పాలక మండలి సభ్యుడు తోట రాజశేఖర్, నాగర్‌కర్నూలు రాష్ట్ర పాలకమండలి సభ్యుడు రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
12-07-2025


# విరివిగా పంట రుణాలు పంపిణీ చేయాలి

## జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామబాద్ జిల్లా ప్రతినిధి



రుణాల పంపిణీలో నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు అంకిత భావంతో కృషి చేస్తూ, తద్వారా ఆయా వర్గాల అభ్యున్నతికి బ్యాంకర్లు దోహదపడాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. జిల్లాకు వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్నందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ త్రైమాసిక సమావేశం జరిగింది. ఖరీఫ్, రబీ సీజన్లకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి, ప్రస్తుత వానా కాలం పంటలకు గాను రైతాంగానికి అందించాల్సిన పంట రుణాలు తదితర అంశాలపై ఆయా బ్యాంకుల వారీగా కలెక్టర్ సమీక్షించారు. 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రుణ ప్రణాళికను విడుదల చేశారు. వ్యవసాయ, అనుబంధ, వ్యవసాయేతర, ఇతర అన్ని రంగాలకు కలిపి రూ.17990.59 కోట్ల రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందులో ప్రాధాన్యత రంగాలకు రూ.13928.92 కోట్ల రుణ సదుపాయం కల్పించాలని వార్షిక ప్రణాళికలో పేర్కొన్నారు.రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలి ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., పూర్తి స్థాయిలో పంట రుణాల లక్ష్యాన్ని సాధించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలని, రుణ పంపిణీ లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, వంద శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా అందుబాటులో ఉన్న రుణ వసతి గురించి వారికి అవగాహన కల్పిస్తూ ఆసక్తి, అర్హత కలిగిన విద్యార్థులకు విద్యా రుణాలను అందించేందుకు చొరవ చుపాలన్నారు. అదేవిధంగా వివిధ వర్గాల అభ్యున్నతి, ఆర్థిక ప్రగతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, పథకాల కింద బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకింగ్ సేవలను సమర్థవంతంగా అందించాలని అన్నారు. వీధి వ్యాపారాలు నిర్వహించే వారికి సూక్ష్మ రుణాలను త్వరితగతిన మంజూరు చేయాలని, తద్వారా వారు వ్యాపార లావాదేవీలు నిర్వహించుకునేందుకు ఆర్థిక తోడ్పాటును అందించినట్లు అవుతుందన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలలో అరవై సంవత్సరాలు పైబడిన వారికి కూడా బ్యాంకు ఖాతాలు తెరిచి, అవసరమైన వారికి రుణాలు అందించాలని సూచించారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది దివ్యాంగులు సభ్యులుగా ఉన్న సంఘాలకు కూడా బ్యాంకులలో ఖాతాలు తెరిచేందుకు అనుమతించాలని అన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని హితవు పలికారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని సూచించారు. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ఆర్బీఐ ఎల్.డీ.ఓ రాములు, డీఆర్డీఓ సాయాగౌడ్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ అశోక్ చవాన్, నాబార్డు ఏజీఎం ప్రవీణ్ కుమార్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

## ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్

## 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



బిసి లకు 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎంపీటీసీ ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో బిసిపిఎఫ్, బీసీ ప్రజా ప్రతినిధుల ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చెప్పిన కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ చట్టబద్ధత కల్పిస్తామని నమ్మబలికి బీసీ ల ఓట్ల ద్వారా గద్దెనెక్కి కాలయాపన చేస్తూ పార్టీ పరంగా ఏస్తమని చెప్పడం బీసీ లను మోసం చేయడమే అన్నారు. హైదరాబాద్ లో జరిగిన క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33 శాతం రిజర్వేషన్లలో బీసీ మహిళలకు అవకాశం ఇవ్వాలన్నారు. ఇచ్చిన మాట తప్పి.. ఎన్నికలను జీ.ఓ ల ద్వారా నిర్వహించాలని చూస్తే బిసి వర్గాల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ లలో కూడా 42 శాతం బీసీలకు ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీలకు అతీతంగా రాష్టంలోని బిసి సామాజిక ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజలను భాగస్వామ్యం చేసి ఈనెల 15న ఇందిరా పార్క్ దగ్గర 10 వేల బీసీ బిడ్డలతో బిసి ల మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. ఈ మహా ధర్నా కు బిసి ల నుంచి అన్ని సంఘాలు, ప్రజలు, వార్డ్ మెంబర్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ ల వరకు రాజకీయ పార్టీలకతీతంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుంచి పెద్ద ఎత్తున పాల్గొని మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే మరో సకల జనుల సమ్మె తరహాలో మరో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ లో ఈ నెల 15న ఇందిరా పార్కు వద్ద జరిగే బీసీల మహా ధర్నా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గడీల కుమార్ గౌడ్, ప్రణీల్ చందర్, సుర్వి యాద దేవిరవిందర్ సుప్ప ప్రకాష్, తమ్మన్నగారి సంగన్న, సిద్దగోని శ్రీనివాస్ వల్లూరి వీరేష్, నవీన్, సాగర్, రాజేష్, మేకల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి పథకంపై సాంస్కృతిక సారధుల ఆటపాట



టైమ్స్ ఆఫ్ వార్త-ముదిగొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు, ఖమ్మం జిల్లా కలెక్టర్ సారధ్యంలో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులచే ఇందిరా మహిళా శక్తి పథకంపై ప్రజలకు అవగాహన కల్పించే విధంగా కళాజాత కార్యక్రమం జిల్లాలోని ముదిగొండ మండలం సువర్ణాపురం గ్రామంలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళలు స్వయం శక్తి సంఘాలుగా ఎదిగి మహిళా సాధికారతను పెంపొందించాలనే భావనతో మహిళలకు ఈ పథకం ద్వారా వడ్డీ లేని రుణాలు, ఆర్టీసీ బస్సులను, ఇసుక ర్యాంపులను, పెట్రోలు బంకులను స్వయం సహాయక సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా ఎదగటం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక రకాలుగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. మహిళలు సమాజంలో ఎక్కడ ఆర్థికంగా ఎదుగుతారో అక్కడ గౌరవంగా తల ఎత్తుకొని బ్రతకటానికి వీలుంటుందని తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు తమ ఆటపాట మాట ద్వారా మహిళలను చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు నలగాటి సుధాకర్ రావు, పరకాల అజయ్, పీడియాల లక్ష్మణ్, కొమ్ము రమేష్, మాచర్ల కృష్ణ, కొండ్రు జ్యోతి అదేవిధంగా మండల సమాఖ్య సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ కల్పన, కమ్యూనిటీ కోఆర్డినేటర్ హరికృష్ణ, గ్రామ దీపిక ఉమ, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు సరిత, కమిటీ సభ్యులు, గ్రామ సమాఖ్య ఆర్జీబి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



కోమట్లగూడెం గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు అవులూరి వెంకట్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూఈవారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం సొసైటీ చైర్మన్ శేఖర్ రెడ్డి , చింతకాని ఎస్సీ సెల్ మండల కార్యదర్శి తడికమళ్ళ రమేష్, రాయల శ్రీనివాసరావు, అవులూరి రామ్ రెడ్డి ,వేముల జానకి రాముడు , అవులూరి రామి రెడ్డి , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిజి కాలేజీలో బ్యాంకింగ్ రంగంపై అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాంకింగ్ రంగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్. బి. ఐ అందిస్తున్న సేవలపై, ఉద్యోగ అవకాశాలపై ఎస్. బి. ఐ. నిజామాబాద్ రీజినల్ మేనేజర్ మహేశ్వర్ కోలేటి, హెచ్.ఆర్. మేనేజర్ ఎం. రాజన్న తులసురాం పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి విద్యార్థులకు, అధ్యాపకులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్ మోహన్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రంగరత్నం, కామర్స్ విభాగాధిపతులు వినయ్ కుమార్, డాక్టర్ రంజిత, పి.ఆర్.వో. దండు స్వామి, గ్రంథాలయాధికారి పూర్ణ చందర్ రావు, వివిధ విభాగాధిపతులు డాక్టర్ రామకృష్ణ, రమేశ్ గౌడ్, ఎన్.సి.సి. అధికారి లెఫ్టినెంట్ డాక్టర్ రామస్వామి, తదితర అధ్యాపకులు, కామర్స్ విద్యార్థులు పాల్గొన్నారు.

# తిమ్మినేని పాలెంలో ఉచిత వైద్య శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో చింతకాని మండలంలో తిమ్మినేనిపాలెం గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాన్ని గ్రామంలోని రామాలయం దగ్గర నిర్వహించినైనది .ఈ శిబిరానికి గ్రామ ప్రజలు 55 మంది చిరు వ్యాధులకు చికిత్స చేసి వారికి మందులు కూడా సరఫరా చేయడం జరిగినది. అదేవిధంగా గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధుల పైన అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చికెన్ గున్యా మలేరియా డెంగు మొదలైన జ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు ముందుగానే యాంటీ లార్వా మెదడు మరియు కిటికీలకు డోర్లకు మెస్ డోర్లను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా చెప్పనైనది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్లు జ్యోతిరత్న, కృష్ణారావు, సిస్టర్లు రాజ్యమా, రేణుక, ఆశాలు మంజుల, లక్ష్మి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుల నివాళులు.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని కోడుమూరు గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ కార్యకర్త కొమ్మెర కృష్ణయ్య కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. వారి మృతదేహానికి జిల్లా నాయకులు మాదినేని రమేష్ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము శాఖ సభ్యులు నివాళులర్పించారు. కృష్ణయ్య మృతి పార్టీకి ఎంతో తీరంలోని అటువంటి వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో సహాయ వ్యవసాయ సంచాలకులు పర్యటన



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

సహాయ వ్యవసాయ సంచాలకులు మధిర ఎస్ విజయ్ చంద్ర చింతకాని మండలంలోని నాగులవంచ మరియు మత్కేపల్లి గ్రామాల్లో పర్యటించడం జరిగింది. మత్కేపల్లి గ్రామంలో నానో యూరియా క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నానో యూరియా వాడకం వలన మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని, నానో యూరియా వాడకం వలన ఖర్చు తక్కువగాను మరియు నానో యూరియా వాడటం వలన పర్యావరణ కాలుష్యం తక్కువగా ఉంటుందని మరియు నానో యూరియాను ఎంపిక చేసిన కలుపు మందులలో కలిపి పిచికారి చేయవచ్చునని రైతులకు వివరించడం జరిగింది. అలాగే నాగులవంచ గ్రామంలో పచ్చిరొట్ట పంటలైన జీలుగ, జనము పరిశీలించి దానివల్ల కలుగు లాభాలను రైతులకు వివరించడం జరిగింది మరియు పంటల్లో ఎరువుల యాజమాన్యం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస ,వ్యవసాయ విస్తరణ అధికారులు కార్తీక్, కళ్యాణి మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి సబ్ డివిజన్ పరిధిలోని రెంజల్, ఎడపల్లి, బోధన్ మండలాల్లోని పలు గ్రామాల్లో నేడు సాయంత్రం 3 నుండి 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీఈ ప్రభాకర్ తెలిపారు.సబ్ స్టేషన్లలో నెలవారీ మరమ్మత్తుల నిమిత్తం ఈఅంతరాయం ఏర్పడు తుందని ఆయన పేర్కొన్నారు.రెంజల్ సబ్ స్టేషన్ తో పాటు ఎడపల్లి మండలంలోని మంగళ్పహాడ్ సబ్ స్టేషన్, బోధన్ మండలంలోని పెగడపల్లి సబ్ స్టేషన్, ఊట్పల్లి సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు ఈ అంతరాయం వర్తిస్తుందని ఏడీఈ ప్రభాకర్ వెల్లడించారు.విద్యుత్ వినియోగదారులు,పరిశ్రమల యాజమాన్యాలు ఈ రెండు గంటల అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు. సాయంత్రం 5 గంటల తర్వాత విద్యుత్ సరఫరా పునరుద్ధరించ బడుతుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతి నెల రెండవ శనివారం విద్యుత్ మరమ్మత్తుల కోసం రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన గుర్తు చేశారు.

# పోతంగల్ కలాన్‌లో ఘనంగా వన మహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలం లోని పొతంగల్ కలాన్ గ్రామంలో శుక్రవారం రోజు వన మహోత్సవం కార్యక్రమం జెడ్. పి. హెచ్. ఎస్ పోతంగల్ కలాన్ పాఠశాల లో నిర్వహించినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారిని హేమచందన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వన మహోత్సవం - 2025' లో భాగం. ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచడం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించబడుతుందని ఆమె తెలిపారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
12-07-2025
6

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బోనాలు

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు రూపం బోనాలు అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ నగరంలోని వినాయక్ నగర్ లక్ష్మి సిల్క్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహాలక్ష్మి అమ్మ వారి బోనాల పండుగ ఊరేగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే ధన్పాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా సమాజంలో సౌభాగ్యం, శాంతి, సమృద్ధిని కలగజేయాలనే భావనతో గ్రామదేవతకు బోనాలు చెల్లించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆశడమాసంలో ప్రజలందరు భక్తి శ్రద్ధలతో బోనం చేసి అమ్మవారిని కోలిస్తే స్వయంగా అమ్మవారే తమ ఇంటికి వస్తుందని భక్తులందరు నమ్మకంగా భావిస్తారని అన్నారు. అమ్మ దయతో సకాలంలో వర్షాలు కురిసి రైతన్నలు అధిక పంటలు పండించాలని పిల్లజల్లా, గొడ్డు గోదా అన్నింటిని కాపాడాలని అమ్మవారిని పూజించడం జరుగుతుందని అన్నారు. నగర ప్రజలందరు అష్టఐశ్వర్యాలతో, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఆ అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలియజేసారు. మహాలక్ష్మినగర్ వాసులు ఎంతో ఉత్సాహంగా, ఆనందంగా పండుగను నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. ఊరేగింపులో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని, డప్పుల శబ్దంతో, పాటలతో, కోలాటాలతో ప్రదర్శనలు ఇస్తూ సంబరాలను మరింత



భక్తిమయంగా, శోభాయమానంగా మార్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో 22వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి లావణ్య, లింగం, లక్ష్మి సిల్క్స్ షాపింగ్ మాల్ అధినేత శీతల్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, పార్షి రాజు, అల్లాడి రాజు, భోగ గంగాధర్, ఆనంద్, శివునూరి భాస్కర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షునిగా ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా

### 888 ఓట్ల ఆదిక్యంతో ప్రత్యర్థి పురుషోత్తం గుప్తపై ఘనవిజయం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా ఘన విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఈ ఎన్నికల్లో ఒకవైపు అరవపల్లి పురుషోత్తం గుప్తా, మరోవైపు దన్పాల్ శ్రీనివాస్ గుప్తా బరిలో ఉన్నారు. వీరి ఇరువురి మధ్య బీఆర్ఎస్ వర్సెస్ బిజెపి అన్నట్లుగా సాగింది. అయితే నిజామాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్యుల మొత్తం పోలైన ఓట్లు సుమారు 3వేలపై చిలుకు ఉండగా వాటిని ఐదు రౌండ్ గా విభజించారు. విభజించిన ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించగా ఆది నుంచే ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా ఆదిక్యం దిశగా దూసుకెళ్లారు. నిజామాబాద్ నగరంలోని కిషన్ గంజి లోగల పట్టణ ఆర్యవైశ్య సంఘంలో ఈ ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించగా నాలుగవ రౌండ్ లో ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా 722 ఓట్ల ఆధిక్యంతో ముందంజలో ఉండగా ఐదవ రౌండ్లో ఏకంగా 888 ఓట్ల ఆదిక్యంతో ప్రత్యర్థి పై ఘన విజయం



సాధించారు. ఇందులో అర్వపల్లి పురుషోత్తం గుప్తా కు 1195 ఓట్లు రాగా ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా కు 2082 వచ్చాయి. 113 ఓట్లు చెల్లని ఓట్లుగా నమోదయ్యాయి. దీంతో ధన్పాల్ శ్రీనివాస్ ఇందూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునిగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు చేసినా చివరికి ధర్మమే గెలిచిందని ధన్పాల్ పేర్కొన్నారు. ఈ ఘన విజయానికి సహకరించిన వారందరికీ పేరు పేరున కృతజ్ఞతలు తెలియజేసారు.

# సారంగాపూర్‌లో ఘనంగా బోనాల పండుగ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



సారంగాపూర్ గ్రామంలో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఆషాడ మాసంలో జరిగే గ్రామదేవతల బోనాల పండుగ సందర్భంగా గ్రామ కమిటీ, గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో సారంగాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు మంచి ఆరోగ్యంతో ఉండాలని, పాడిపంట బాగా పండాలని, గ్రామానికి ప్రజలకు అంత మంచి జరగడం కోసం గంగానది నుంచి గంగా జలాలు, బ్యాండు వాయి ద్యాలతో ఊరేగింపుగా గ్రామానికి తీసుకు వచ్చారు. గ్రామంలోని నూతనంగా నిర్మించిన దేవాలయంలోని శ్రీ అభయాంజ నేయ స్వామి దేవాలయంలో జలాభి షేకం చేసి అనంతరం గ్రామంలోని వీరభద్ర స్వామికి, పెద్దమ్మ గుడి అమ్మవారికి, జంట నాగుల దేవతలకు, ఎల్లమ్మ తల్లికి, గ్రామం శివారులో నిజాంసాగర్ కెనాల్ అవతల గల పోచమ్మ తల్లికి, ఐదు చేతుల పోచమ్మ తల్లికి జలాభిషేకాలు చేసి భారీ ఎత్తున మహిళలు బోనాల పండుగ ఊరేగింపుగా గ్రామదేవతలకు నైవేద్యాలు బోనాలతో మొక్కులు తీర్చు కున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ, గ్రామ పెద్దలు, మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# ఏఆర్పీ క్యాంపు పాఠశాలలో వ్యాసరచన పోటీ జనాభా పెరుగుదలపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండలం ఏఆర్పీ క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జనాభా పెరుగుదల - లాభాలు, నష్టాలు అనే అంశంపై వ్యాసరచన పోటీని నిర్వహించారు. ఈ పోటీలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని, తమ ఆలోచనలను అక్షర రూపంలో పంచుకున్నారు.పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ బహుమతులు అందజేశారు. ప్రథమ స్థానంలో కౌసర్ నిలవగా, ద్వితీయ స్థానాన్ని వైష్ణవి కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సురేందర్ మాట్లాడుతూ... జనాభా పెరుగుదల వల్ల కలిగే ప్రయోజనాలు, అలాగే ఎదురయ్యే సవాళ్లపై విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను వివరించి చెప్పారు. భవిష్యత్తులో విద్యార్థులు ఈ అంశంపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా జనాభా సంబంధిత విషయాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఉందన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



టైమ్స్ ఆఫ్ వార్త-ముదిగొండ

ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో లబ్ధిదారులతో కలిసి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు..ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పేదల సోంతింటి కలను కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చుతుందన్నారు. లబ్ధిదారులకు విడతల వారీగా రూ.5లక్షల సాయం అందనుందన్నారు.ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, స్థానిక గ్రామ, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్‌లో 10 మంది విద్యార్థులకు అస్వస్థత

### అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే కారణమా!

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్


మండల కేంద్రంలోని కస్తూరి బాలికల పాఠశాల హాస్టల్‌లో విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.కలుషిత ఆహారం తినడంతో దాదాపు 10 మంది వరకు అస్వస్థతకు గురవగా.. వారికి గుట్టుచప్పుడు కాకుండా చికిత్స అందించినట్లు సమాచారం తెలిసింది.ఈ ఘటన గురువారం రాత్రి జరిగినట్లు తెలుస్తున్నది.మండల కేంద్రంలో తాహాసిల్దార్ కార్యాలయం దగ్గరలో కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ ఉంది,గురువారం గురుపౌర్ణమి కావడంతో స్థానిక సాయిబాబా ఆలయం వద్ద నిర్వాహకులు మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మిగిలిన భోజనాన్ని రాత్రి కస్తూరిబా గాంధీ బాలికల హాస్టల్ లో విద్యార్థినిలకు అందించడంతో భోజనం తిన్న పలువురు బాలికలు కడుపులో నొప్పి,విరేచనాలు,వాంతులకు



గురైనట్లు తెలిసింది.ప్రభుత్వం అన్నీ రకాల బయట నుంచి భోజనం తీసుకువచ్చి విద్యార్థులకు అందించడం ఏమిటో ఎవరికీ అర్థం కావడం లేదు,అధికారుల పర్యవేక్షణ లేకపోవడ ంతోనే ఈ ఘటన జరిగిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్లీ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ మద్దెల రమాదేవి ఆర్ఐ నవీన్ కుమార్‌తో కలిసి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ను సందర్శించి ఘటనకు సంబంధించి పూర్తి వివరాలతో పాటు విద్యార్థుల యొక్క ఆరోగ్య గురించి తెలుసుకున్నారు. ఘటనపై నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలపె విస్తృత అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / నందిపేట్



మహిళా సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల గురించి మహిళా సంఘాల సభ్యులకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నారు. కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు డీఆర్డీఓ సాయగౌడ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎన్. పద్మశ్రీ నేతృత్వంలో తెలంగాణా సంస్కృతిక సారథి కళా బృందాలు మహిళా సాధికారత కార్యక్రమాల గురించి తమ ప్రదర్శనల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎం.జీ ఫంక్షన్ హాల్ లో ఒక బృందం, డొంకేశ్వర్ మండలంలోని సత్తె గంగవ్వ ఫంక్షన్ హాల్ లో కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. వడ్డీ లేని రుణాలు, మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణం, ఆరు గ్యారంటీల అమలు, మహిళా శక్తి కాంటీన్ లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, సోలార్ పవర్ యూనిట్లు తదితర వాటిపై అవగాహన కల్పించారు.

# అవులూరి నివాళులర్పించిన సిపిఐ

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని మండలం కోమట్లగూడెం గ్రామం సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అవులూరి రామిరెడ్డి తండ్రి సిపిఐ సినియర్ నాయకులు అవులూరి వెంకటరెడ్డి (76) రాత్రి అనారోగ్యంతో మృతి చెందినారు .వారి పార్థివదేహానికి సిపిఐ పార్టీ జెండా కప్పి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు ,సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు పావులూరి మల్లిఖర్జునరావు ,సిపిఐ మండల నాయకులు వేముల జానకిరాములు, షేక్ జానీమియ ,చాట్ల రమేష్ , గ్రామ మాజీ సర్పంచ్ వేమిరెడ్డి తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ యూనివర్సిటీలో సమస్యలు పరిష్కరించాలి

### రిజిస్టార్ కు వినతి పత్రం అందజేసిన యూనివర్సిటీ పిడిఎస్యూ నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / డిచ్పల్లి




తెలంగాణ యూనివర్సిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనీ యూనివర్సిటీ పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యూనివర్సిటీలో అదనంగా మరొక గర్ల్ హాస్టల్ నిర్మించాలనీ, ఇంజనీరింగ్ కోర్సులు ఈ విద్య సంవత్సరం పెట్టాలని, హాస్టల్స్‌లో నాణ్యమైన భోజనం అందించాలని, హాస్టల్ కిటికీలకు దోమ తెరలు ఏర్పాటు చేయాలని, మెస్ బిల్లులపై విచారణ జరపాలని, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, రోడ్డు పక్కన గడ్డి క్లిన్ చేయాలనీ, న్యాక్ ఏ గ్రేడ్ కోసం ఏర్పాట్లు చేయాలని, ఖాళీగా ఉన్న పీహెచ్డీ సీట్లను ప్రభుత్వ అనుమతితో ఎంట్రెన్స్ నిర్వహించి భర్తీ చేయాలని, లైబ్రరీలో సరిపడ పుస్తకాలు అందుబాటులో ఉంచాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పి డి ఎస్ యూ నాయకులు జన్నారపు రాజేశ్వర్, ప్రిన్స్, హుస్సేన్, గౌతం, రాజేందర్, భూమేష్, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విద్యార్థి పరిషత్ కార్యదర్శిగా నిఖిల్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




బోధన్ డివిజన్ టీజీవీపీ కార్యదర్శిగా మాదరోళ్ల నిఖిల్‌ను ఎంపిక చేశారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో టిజివిపి డివిజన్ అధ్యక్షులు నగేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బోధన్ పట్టణ అధ్యక్షుడుగా బద్దారం శశిధర్ ను బోధన్ పట్టణ కార్యదర్శిగా రగ్తేవాడ్ వీరేష్ ను ఎంపిక చేస్తూ నియమాక పత్రం అందించారు .ఈ కార్యక్రమం లోవిఘ్నేష్ ,రవి ,సవిన్ ,బాలు, శ్యాహెద్, సాయి ,చింటూ ,వరుణ్, రోహిత్, సాయికిరణ్, ఓంకార్ ,కేశవ, ఆయన్, రాహుల్ , రాజేష్, లక్ష్మణ్ , సాయికృష్ణ, నాగసాయి , బిట్టు, తదితరులుపాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
12-07-2025


# వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



భారీ వర్షాలతో ఏర్పడే వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి మండలం సిర్సా, వేమనపల్లి మండలం రాచర్ల గ్రామాలలో ప్రాణహిత నది తీరంలో వరద నీరు పంట చేలలోకి రావడంతో కోటపల్లి మండల తహశీల్దార్ రాఘవేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి లక్ష్మయ్య, సిఐ బన్సీలాల్ లతో కలిసి వరద పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. వరద కారణంగా నదులు, వాగులు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉన్నందున చేపలు పట్టేందుకు, వాగులు, నదులు దాటేందుకు ఎవరు వెళ్ళకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలని, ప్రజలందరికీ తెలిసే విధంగా గ్రామాలలో టాం-టాం వేయించాలని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వరద విపత్తి సమయంలో ప్రజల సహాయార్థం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 08736-250501 ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యుత్ బిల్లుల సంబంధిత సమస్యలపై సైతం ఈ నెంబర్లో సంప్రదించవచ్చునని తెలిపారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, తరగతి గదులు, పరిసరాలను పరిశీలించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పాఠశాలలో కొనసాగుతున్న మూత్రశాలల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా చూడాలని, విద్యార్థుల సంఖ్య పెంపొందించాలి న్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఓ, సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి శిక్షణ

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ వారి ద్వారా స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఉచితంగా అందించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పురుషోత్తం శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఎకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ)లో బికామ్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మూడున్నర నెలలు, గ్రాఫిక్ డిజైనింగ్, డిటిపిలో, కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్ లో ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారికి మూడున్నర నెలలు, ఆటో మొబైల్ - 2, 3 వీలర్ సర్వీసింగ్ లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి మూడున్నర నెలలు, ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్)లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 4 నెలలు, సోలార్ సిస్టమ్ ఇన్స్టలేషన్-సర్వీస్ లో ఐటిఐ, ఇంటర్ ఉత్తీర్ణులైన వారికి 4 నెలలు, ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్) అండ్ సోలార్ సిస్టమ్ ఇన్స్టలేషన్-సర్వీస్ లో ఐటిఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, కంప్యూటర్ హార్డ్వేర్, సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, సిసి టివి టెక్నీషియన్ లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, జరోజి, క్విల్ట్స్, బ్యాగ్స్ మేకింగ్ లో 8వ తరగతి ఉఉత్తీర్ణులైన వారికి 6 నెలలు, బేసిక్, అడ్వాన్స్ బ్యూటీషియన్ లో 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి 2,3 నెలలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇతర వివరాలకు 9133908000, 9133908222, 9133908111 లలో సంప్రదించవచ్చునన్నారు. జిల్లాలోని గ్రామీణ పేద నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ- మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జూలై 13న జిల్లాలో పర్యటించనున్నందున అధికారులు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో నిర్వహించనున్న కార్యక్రమాల సంబంధిత ఏర్పాట్లను మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్, మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల ఏసిపి ప్రకాష్, దండేపల్లి, మంచిర్యాల, హాజీపూర్ మండలాల తహశీల్దార్లు రోహిత్ దేశ్ పాండే, రఫతుల్లా, శ్రీనివాసరావు దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలో జూలై 13న రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటించనున్నారని, అధికారులు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. జూలై 13న మధ్యాహ్నం 12 గంటలకు జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో అధికారులు, అనధికారులతో సమావేశమై అనంతరం 12.10 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి, వారితో కలిసి భోజనం చేస్తారని, మధ్యాహ్నం 2 గంటలకు దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ ప్రాజెక్టు (పైలెట్ ప్రాజెక్టు)కు శంఖుస్థాపన చేసి, బహిరంగ సభలో పాల్గొంటారని తెలిపారు. సాయంత్రం 4 గంటలకు హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్క్ శంఖుస్థాపన చేసి, ప్రజలతో మాట్లాడతారన్నారు. సంబంధిత శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాలలను లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, మండల తహశీల్దార్ దిలీప్ కుమార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరోజ లతో కలిసి పరిశీలించారు. ప్రముఖుల పర్యటన ఉన్నందున పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆహ్వానించి అవమానపరిచారు...!

**జర్నలిస్టులపై సీపీ సాయిచైతన్య అనుచిత వ్యాఖ్యలు!**

టైమ్స్ ఆఫ్ వార్త-ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన హెచ్‌పీ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో జర్నలిస్టులు అవమానానికి గురయ్యారు. పోలీసులు అధికారికంగా ఆహ్వానించిన ఈ కార్యక్రమానికి హాజరైన స్థానిక జర్నలిస్టులను సీపీ సాయిచైతన్య కవర్ చేయవద్దంటూ ప్రశ్నించడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. కవరేజ్ కోసం వెళ్లిన జర్నలిస్టులను చూస్తూనే సీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ "ఇక్కడ కవరేజ్ అవసరం లేదు" అంటూ వ్యాఖ్యానించారని, ఇది తమను అవమానించినట్లేనని జర్నలిస్టులు మండిపడ్డారు. వెంటనే వారు కార్యక్రమాన్ని బహిష్కరించి అక్కడినుండి నిష్క్రమించారు. "ఇది ప్రైవేట్ కార్యక్రమం కాదు... పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రభుత్వ కార్యక్రమం. అలాంటప్పుడు మీడియాను అగౌరవపరిచే హక్కు ఎవరికీ లేదు," అని పాల్గొన్న మీడియా ప్రతినిధులు తీవ్రంగా స్పందించారు. ఒక ఉన్నత స్థాయి పోలీస్ అధికారి జర్నలిస్టుల పట్ల ఇలా ప్రవర్తించడాన్ని వారు ఖండించారు.

# లింగంపేట్‌లో ఘనంగా వన మహోత్సవం

**ఎఫ్ఆర్ఓ చరణ్ తేజ**

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి/లింగంపేట్



లింగంపేట్ మండల కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ జూనియర్ కాలేజ్ లో శుక్రవారం రోజు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి చరణ్ తేజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'వన మహోత్సవం - 2025' లో భాగంగా ఈ కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంచడం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా నిర్వహించబడుతుందని ఆయన తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు అడవుల ప్రాముఖ్యత, పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. యువతరంలో పర్యావరణ గురించి అవగాహన కల్పించామన్నారు. ఈ 'వన మహోత్సవం' రాష్ట్రవ్యాప్తంగా ఒక ఉద్యమంలా జరుగుతుందని ఆయన అన్నారు. ఇందులో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రజలు భాగస్వామ్యులై మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం తెలంగాణ ప్రభుత్వం 18.02 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భాస్కర్, వినోద్ బీట్ ఆఫీసర్ శేఖర్, శ్రీజ అటవీ శాఖ సిబ్బంది అధికారులు,స్థానిక లింగంపేట్ ఎస్. ఐ దీపక్ కుమార్, స్థానిక ఎంపీడీవో నరేష్, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య వెల్లడి**

**పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణ ప్రారంభించిన పోలీసు కమిషనర్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్




ప్రస్తుత కాలానికి అనుగుణంగా వస్తున్న నూతన పద్ధతులను ఉపయోగిస్తూ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాల నియంత్రణకు, కేసులలో కొత్తదనం తీసుకువచ్చి కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య అన్నారు. నిజామాబాదు పోలీస్ కమిషనర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ హాలులో నిర్వహిస్తున్న పోలీస్ స్టేషన్ రైటర్స్ శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్లో గల కేసుల పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుంచి చార్జ్ షీట్ రిపోర్టు వరకు ఉండవలసిన మెలకువలు గురించి, ఎఫ్.ఐ.ఆర్, పంచనామా, నేరస్తుల ఒప్పుకోలు పంచనామ స్టేట్మెంట్ రికార్డు చేయు విధానం, గోప్యత పాటించాలని, అటువంటి విషయాలను క్షుణ్ణంగా వివరించారు. అదేవిధంగా నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగిన నేరానికి, నేర స్థలానికి జత చేయడం, విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏ ఏ పద్ధతులని వినియోగించాలని తెలియజేశారు. పాత కేసుల విచారణలో ఉన్న విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్టు కోర్టులలో సమర్పించే వరకు ఫారెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను, కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను తెలియజేశారు. ఈ శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత పోలీస్ స్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి, సంబంధిత అధికారికి ఈ శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డీసీపీ ( అడ్మిన్ ) బస్వా రెడ్డి, ట్రైనింగ్ సి టి సి ఎ సి పి మస్తాన్ అలీ, ఐటి కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ శక్కర్ నగర్ ఆధ్వర్యంలో అన్నదానం

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్




లయన్స్ క్లబ్ ఆఫ్ శక్కర్ నగర్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. శక్కర్ నగర్ లయన్స్ క్లబ్ కోశాధికారి డిస్టిక్ చైర్ పర్సన్ సాల్మాన్ రాజు పుట్టినరోజు ను పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బోధన్ లయన్ ఐ హాస్పిటల్ వద్ద 150 మందికి అన్నదానం చేశారు.సాల్మన్ రాజు మాట్లాడుతూ.. పుట్టినరోజు సందర్భంగా నిరుపేదలకు అన్నదానం చేయడం సంతోషదాయకంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ శక్కర్ నగర్ ప్రెసిడెంట్ జ్ఞానేశ్వర్ డోలే, కార్యదర్శి విష్ణు వర్ధన్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆచన్ పల్లి సభ్యులు వెంకటేశ్వర్ ,క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# "తన భూమి దారిలో పోయిందని. దారినే తవ్వేశాడా?"



**- తమకు వెళ్లడానికి దారి లేకుండా చేశాడని మిగతా రైతులు ఆవేదన**

**- చుట్టుపక్కల భూముల రైతులు తమకు న్యాయం చేయాలని తహసీల్దార్ కు వినతిపత్రం**

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని కాచాపూర్ రహదారి సమీపంలో గత 30 సంవత్సరాల వ్యవసాయ దారిని ఓ రైతు తవ్వి మూసివేయడంతో సుమారు 20 మంది రైతులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. తన భూమి దారిలో పోయిందంటూ ముదాం వెంకట రాములు అనే రైతు శుక్రవారం జెసిబి తో వచ్చి మార్గాన్ని తవ్వించిన ఘటనపై తీవ్ర కలకలం రేగింది. రైతుల వివరాల ప్రకారం.. గత 30 ఏళ్లుగా వారి తాతలు, ముత్తాతలు దారికి భూమిని ఇచ్చి ఏర్పాటు చేసిన మట్టి రోడ్డును ఉపయోగిస్తూ ట్రాక్టర్లు, హార్వెస్టర్ల ద్వారా వ్యవసాయ పనులు నిర్వహించేవారని తెలిపారు. ఈ మార్గం ద్వారా కాచాపూర్ నుండి లక్ష్మీదేవిపల్లి వరకు రాకపోకలు సాగేదని పేర్కొన్నారు. అయితే ఇటీవల భూ రికార్డుల సర్వేలో తన భూమి తక్కువగా ఉందంటూ రాములు రోడ్డులో భాగం తన భూమిలోనే ఉందని వాదిస్తూ, దారిని తవ్వి ఇరువైపులా గట్టులు వేసి రైతులకు రాకపోకలు లేకుండా చేశాడని ఆరోపిస్తున్నారు. ఈ పరిణామంతో బాధిత రైతులు బిక్కనూర్ తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేసి, తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. న్యాయస్థానాల్లో వెనకబడకుండా ప్రభుత్వమే హస్తక్షేపం చేసి సమస్య పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# దొంగతనం చేసిన వ్యక్తి అరెస్ట్

**జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలింపు**

టైమ్స్ ఆఫ్ వార్త, బిక్కనూర్ :




భిక్కనూర్ మండల కేంద్రంలో బుధవారం దొంగతనం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందని భిక్కనూర్ ఎస్సై ఆంజనేయులు తెలిపారు. భిక్కనూర్ గ్రామానికి చెందిన చెట్లపల్లి వేణు ఇటీవల తన తండ్రి మరణించడంతో బుధవారం చుట్టాల ఇంట్లో నిద్ర చేయడానికి వెళ్ళాడు. అదే అదునుగా గమనించిన గుర్తు తెలియని వ్యక్తి ఇంటి వెనక డోర్ పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువానుండి పదివేల రూపాయలు నగదు అపహరించండు. ఇట్టి దొంగతనం విషయంలో చెట్లపల్లి వేణు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఆంజనేయులు అన్నారు. శుక్రవారం ఉదయం పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో సిద్ధ రామేశ్వర కమాన్ సమీపంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆ వ్యక్తిని పోలీసులు పట్టుకొని విచారించగా తన పేరు చెట్లపల్లి సాగర్ అని, చెట్లపల్లి వేణు ఇంట్లో దొంగతనం చేసేది తానేని అంగీకరించాడు. దొంగతనం చేసిన కేసులో అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపామని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.